

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం

## Voice of the leader

శరద్‌యాదవ్‌జీ మరణ వార్తతో షాక్ అయ్యాను. లోక్‌నాయక్ జయప్రకాష్‌నారాయణ్ సోషలిజం స్రవంతి నుంచి ఉద్భవించిన అద్భుత నాయకుడు శరద్‌యాదవ్‌జీ.



వాతావరణం
32° 24°-32°
గాలిలో తేమ 86%
పాడిగానే ఉంటుంది
ఆది 31° | సోమ 33° | మంగళ 32°

**FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH**



> “క్రాంతి అంటే అభ్యుదయం. సంపదపరంగా, సాంస్కృతికపరంగా, పురోగతి ఆశిస్తూ వచ్చే పండుగ సంక్రాంతి. భోగి, సంక్రాంతి, కనుమ, మూడురోజుల సంక్రాంతి పండుగ తెలుగునాట పల్లెల్లో, సరదాలు, జ్ఞాపకాలు పంచే అతిపెద్ద పండుగ.
> – చంద్రబాబు నాయుడు

# జననీ జన్మభూమిశ్చ

## ప్రవాసులకు చంద్రబాబు పిలుపు

దేశ, విదేశాలలో స్థిరపడిన తెలుగుప్రజలంతా జన్మభూమి అభివృద్ధికి సహకరించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఆ దిశగా వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాలలో వున్న తెలుగు ప్రజలంతా సంకల్పం తీసుకోవాలని ఆయన కోరారు. విశ్వవ్యాప్తంగా వున్న తెలుగు ప్రజలందరికీ చంద్రబాబు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు ఇచ్చిన సందేశంలో గతంలో జన్మభూమి కార్యక్రమంద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేశారు. రాష్ట్రం ప్రస్తుతం వున్న పరిస్థితుల్లో నాటి జన్మభూమి స్ఫూర్తిని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో అన్ని వర్గాలు సంతోషంతో వున్నప్పుడే నిజమైన సంక్రాంతి పండుగ అని ఆయనన్నారు. టీడీపీ హయంలో తొలిసారిగా పేదలకు పండుగ కానుకలు ఇచ్చే సంప్రదాయానికి నాంది పలికినట్లు చెప్పారు. ఆర్థికస్తోమత లేని వారి గృహాలలోనూ పండుగ శోభ వికసించాలని సంక్రాంతి కాకనులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సంక్రాంతి తో పాటు రంజాన్, క్రిస్మస్ పర్వదినాలకు సైతం కానుకలు అందచేసినట్లు చెప్పారు. సంక్రాంతికి కోటి 17లక్షల కుటుంబాలకు,రంజాన్‌కు 12 లక్షలమందికి, క్రిస్మస్‌కు 18 లక్షల మందికి కానుకలు అందజేసినట్లు చంద్రబాబు వివరించారు. నిరుపేదల గృహాలలో సంతోషాలు వెల్లివిరిసేందుకు ఏడాదికి 350 కోట్ల రూపాయల వ్యయం చేసినట్లు చెప్పారు. టీడీపీ హయాంలో పండుగదినాలలో కానుకలు ఇచ్చే సంప్రదాయాన్ని, తమిళనాడు ప్రభుత్వమూ అనుసరించిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా యోచన చేయకపోవటం శోచనీయమన్నారు. పేదల పట్ల ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధికి ఈ వైఖరే నిదర్శనమని చెప్పారు. తన హయాంలో 58.29 లక్షలమంది రైతులకు రూ.15,279 కోట్ల రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ, రైతురథం క్రింద ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్ల కొనుగోలుకు సబ్సిడీ ఇచ్చినట్లు ఆయన వివరించారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని పార్టీలు కలిసి ఉద్యమించాలని భావిస్తున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 93% | 3% | 4% |

రేపటి ప్రశ్న : సంక్రాంతి కామకను ప్రభుత్వం రద్దుచేయడం, టీడీపీపై కక్ష సాధింపులో భాగమనుకుంటున్నారా?

**చైతన్య దీపిక**




## రాజకీయాలకు వైసిపి నేతలు అనర్హులు: చంద్రబాబు

రాడీయిజం, గూండాయిజం, హత్యలు, కుట్రలు, కుతంత్రాలకు ప్రజాస్వామ్యంలో తావులేదని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. నారావారిపల్లెలో చంద్రబాబు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలకు వైసీపీ నేతలు అనర్హులన్నారు. పవన్ మీటింగ్ పెడితే అందరూ తిడతారు, తాను మీటింగ్ పెడితే మనుషులను చంపి జీవోలు తెస్తారు అని విమర్శించారు. ఒక్కో ఇటుక పేర్చటం ద్వారానే అభివృద్ధి సాధ్యమని, విధ్వంసం చేస్తే ఏదైనా ఒక్కసారిగా కూలిపోతుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం విధ్వంస రాజకీయాలే నడుస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడేందుకు పార్టీలకు అతీతంగా అందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అధికారం వుందన్న అహంకారం మంచిది కాదు, ఎన్ని ఇబ్బందులు పెట్టినా తన పోరాటం

కొత్త సొబగులతో **చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

రాష్ట్రీయం పేజీ 7



యువగళం పోస్టర్ విడుదల

ప్రజావాణి పేజీ 9



జగన్ సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలే: బీటెక్ రవి

చైతన్యరథం పేజీ 14



జగన్ మెప్పు కోసం జాతికి మేరుగ ద్రోహం : ఎంఎస్‌రాజు

తెలంగాణ పేజీ 15



లౌకిక శక్తులకు తీరని లోటు: కాసాని

చైతన్యరథం
https://www.telugudesam.org/



విధ్వంసకరమైన, అరాచక పాలన సాగుతోంది. బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. టీడీపీ నేతలు, కార్యకర్తలను చూసి జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కుంటున్నారు.

– బొబ్బిలి చిరంజీవులు, మాజీ ఎమ్మెల్యే



# రాష్ట్రాన్ని చంద్రబాబు తప్ప ఎవరూ బాగుచేయలేరు

- స్థానిక ఎమ్మెల్యేకు టికెట్ ఉంటుందో? లేదో?
- బొబ్బిలి టిడిపి ఇన్‌చార్జి బేబి నాయన

బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలం, నెమలంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి ముఖ్యఅతిథిగా బొబ్బిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బేబీ నాయన హాజరయ్యారు. ఆయనకు గ్రామంలో మహిళలు బ్రహ్మరథం పెట్టారు. ముందుగా ఆయన ఎన్టీ రామారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రామ సభలో మాట్లాడుతూ అబద్ధపు మాటలతో గద్దెనెక్కిన సీఎం జగన్, రైతులను, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ మధ్యకాలంలో స్థానిక ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇస్తూ అసలు బొబ్బిలి టికెట్టు ఆయనకు వస్తుందో రాదు ముందు తేల్చుకోవాలనే విమర్శించారు. బొబ్బిలిలో గెలిచేది టిడిపియేనని సవాల్ విసిరారు. ఈ రాష్ట్రాన్ని బాగు చేసే వ్యక్తి ఒక్క చంద్రబాబు నాయుడు తప్ప, ఇంకెవరూ లేరన్నారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తారని ఆయన జోస్యం చెప్పారు. స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ గేదెల వెంకట నాయుడు, కోనారి రమేష్, మండల నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్ వెంకట్ నాయుడు అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రంగులు మార్చడం తప్ప వైసిపి ప్రజలకు చేసిందేమీ లేదు

రాష్ట్రంలో రంగులు మార్చడం తప్ప వైసిపి ప్రజలకు చేసింది ఏమీ లేదని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు అన్నారు. గజపతినగరం మండలంలోని వేమలిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిందన్నారు. దీంతో పిల్లల భవిష్యత్తు ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. నిత్యవసరాలతో పాటు విద్యుత్ ఛార్జీలు దారుణంగా పెంచారని అన్నారు. అయినా విద్యుత్ సక్రమంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి అధికారం చేపట్టాక ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

ఇలాగైతే ఎలా?

## రాష్ట్రంలో కానరాని అభివృద్ధి

రాష్ట్రంలోఎక్కడ అభివృద్ధి జాడలు లేవని, ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నామంటూ గొప్పలు చెబుతోందని నాయుడు పేర్కొన్నారు. సంక్షేమం ఒక్కటే కాదని, అభివృద్ధి కూడా ఉంటేనే రాష్ట్రం ఇతరులకు ఆదర్శంగా ఉంటుందన్నారు.



LISTEN

అనకాపల్లిలోని గవరపాలెం మళ్ల జగన్నాథం కళ్యాణ మండపంలో జరిగిన సోషల్ మీడియా ట్రైనింగ్ ప్రోగ్రాంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు. ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# టిడిపి హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయి

టిడిపి హయాంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. హిరమండలం మండలం లోకొండ పంచాయతీ గొడియాపాడు గ్రామంలో పాతపట్నం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కలమట వెంకటరమణతో కలిసి ఆయన పర్యటించారు. గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. లోకొండ పంచాయతీ పరిధిలోని గొడియాపాడు, తాళ్ళపాడు, పూల కొండ, సింగుపురం గ్రామాలకు చెందిన సుమారు 150 గిరిజన కుటుంబాలు టీడీపీలో చేరాయి. కొన్నేళ్లుగా ఉన్న విద్యుత్ స్తంభాల సమస్య పరిష్కారంతో పాటు మూత బడిన ప్రభుత్వ పాఠశాలను తెరిపించేందుకు కృషిచేసిన కలమట వెంకటరమణ, జడ్పీటీసీ బుచ్చి బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ.. టీడీపీలో చేరుకుతున్నామని గిరి జనులు వెల్లడించారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ 'గిరిజన గ్రామాలకు రోడ్లు, విద్యుత్, నీటి సదు పాయం, పాఠశాలలు ఏర్పాటుచేసి వారి అభి వృద్ధి కృషి చేసింది టీడీపీయేనన్నారు.

ఇలాగైతే ఎలా?

ఇదేం ఖర్మ

## ఎక్కడ చూసిన గుంతల రోడ్లు, తాగునీటి సమస్యలే

అరకులోయ మండలంలోని పెదలబుడు పంచాయతీ పరిధి కొండవీధిలో పంచాయతీ టిడిపి నేతలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎండపల్లివలస పంచాయతీ ఎంపీటీసీ కిల్లో సాయిరాం పాల్గొన్నారు. పెదలబుడు పంచాయతీ పరిధి గ్రామాల్లో ఎక్కడ చూసినా రోడ్లు, తాగునీటి సమస్య నెలకొందన్నారు. వచ్చే చంద్రబాబుని సీఎంగా గెలిపించాలని కోరారు.

తెలుసుకోండి

## వైసిపి పాలనలో అన్ని వర్గాలకు నష్టం జరుగుతోంది

వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు నష్టం వాటిల్లుతోందని బొబ్బిలి పట్టణ టిడిపి అధ్యక్షులు రాంబార్కి శరత్ అన్నారు. పట్టణంలోని 7, 8 వార్డుల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. వైసిపి పాలనలో నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు, విద్యుత్, బస్సు ఛార్జీలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

తెలుసుకోండి

## ప్రతిపక్షాలను అణదొక్కేందుకే జీవో నెం.1

ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు కుట్రపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన బ్రిటీష్ కాలం నాటి చీకటి జీవో నెం. 1ను తీసుకువచ్చింది రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షు రాలు వంగలపూడి అనిత అన్నారు. ఈ జీవోను హైకోర్టు సస్పెన్షన్ చేయడం, ప్రభుత్వా నికి చెంపదెబ్బలాంటిది. బ్రిటిష్ కాలంలో కూడా ఉపయోగించని జీవోను రాష్ట్రంలో ప్రతిపక్షాలపై కుట్ర పూరితంగా, సైకో పాలనలో అమలు చేద్దామనుకుంటే, కోర్టు బ్రేక్ వేసింది అన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



తాను విసిరిన సవాల్‌ను స్వీకరించే దమ్ము ధైర్యం లేనందున ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకోండి. ఎమ్మెల్యే అవినీతి, అసమర్థత కప్పిపుచ్చుకునేందుకే తనపై ఆరోపణలు.

-నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

# సాగునీటి ప్రాజెక్టులు కట్టకుండా రైతులకు తీరని ద్రోహం చేసిన జగన్

-టిడిపితోనే సాగునీటి ప్రాజెక్టులు

-మాజీ మంత్రి దేవినేని ఉమా

'సాగునీటి ప్రాజెక్టులు కట్టకుండా సీఎం జగన్ రైతులకు తీరని ద్రోహం చేశారు. వైసిపి ప్రభుత్వ అసమర్ధత కారణంగా నిలిచిపోయిన పోలవరం ప్రాజెక్టు, చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను తెలుగుదేశం అధికారంలోకి రాగానే చేపట్టి పూర్తిచేస్తాం' అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హామీ ఇచ్చారు. చీపురుగూడెంలో తమ్మిలేరుపై నిర్మించిన చింతలపూడి ఎత్తిపోతల పథకం ఆక్విడెక్టును నూజివీడు, తిరువూరు టీడీపీ ఇన్‌చార్జులు ముద్దరబోయిన వెంకటేశ్వరావు, శావల దేవ దత్తులతో కలిసి పరిశీలించారు.



LISTEN

తాడేపల్లిగూడెం ఇన్‌చార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో పెంటపాడు మండలంలో సైకో పోవాలి సైకిల్ రావాలి కార్యక్రమంలో జీవో 1 పత్రాలను దహనం చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## దేవరపల్లిలో సైకో పోవాలి సైకిల్ రావాలికి విశేష స్పందన

కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు సూచనల మేరకు సైకో పోవాలి, సైకిల్ రావాలి కార్య క్రమాన్ని దేవరపల్లి గ్రామంలో నిర్వహించారు. నియోజకవర్గ యువత, నాయకులు,కార్యకర్తలు పాల్గొని బైక్ ర్యాలీలు నిర్వహిం చారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గుబ్బల రమణ, చిలు వూరి సతీష్ రాజు, దాట్ల రాకేష్ వర్మ, బోడపాటి మారుతీ, కాసురెడ్డి, వాసంశెట్టి రామకృష్ణ, కొప్పిశెట్టి ప్రసాద్, మట్టపర్తి మణికంఠ, చిట్టూరి తాతాజీ, కట్టా వెంకటేశ్వరావు, కాశీ రాజకుమార్, కట్టా శ్రీను, దంగేటి రామకృష్ణ, వడ్డే ప్రసాద్,దండు విజయరాజు, అప్పారి శివ తదితరులు పాల్గొన్నారు.

నిరసన

### పవర్‌పేటలో సైకో పోవాలి సైకిల్ రావాలి

ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణ ఆధ్వ ర్యంలో సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. పవర్‌పేట బడేటి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారం భమైన బైక్ ర్యాలీ పవర్ పేట రోడ్, పాతబస్టాండ్ మీదుగా సాగింది.

వలసలు

### రాయవరంలో వైసిపి నుంచి టిడిపిలోకి 60 కుటుంబాలు

ఏలేశ్వరం మండలం సి.రాయవరంలో వైస్సార్సీపీని వీడి 60 కుటుంబాలు టీడీపీలో చేరాయి. టీడీపీ తుని నియోజకవర్గ ఇంచార్జ్ యనమల కృష్ణుడు వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వరుపుల రాజా నాయకత్వంపై నమ్మకంతో టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారందరిని కుటుంబ సభ్యులుగా చూసుకుంటానని రాజా అన్నారు. అందరూ కలిసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని యనమల కృష్ణుడు కోరారు. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



LISTEN

కొత్తపేట నియోజకవర్గం దేవరపల్లిలో సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, యువత పాల్గొన్నారు.

సంక్షిప్తం

భయం

### చంద్రబాబు సభలు అడ్డుకునేందుకు చీకటి జీవో-1

ప్రజలకు నష్టం చేకూర్చే ప్రభుత్వం దేశంలో మరి ఎక్కడ చూడలేదని కలిదిండి మండల టీడీపి మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు అన్నారు. ఏలూరు జిల్లా కైకలూరు నియో జకవర్గం కలిదిండి మండలం భాస్కరరావుపేట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. పోకల జోగిరాజు మాట్లాడుతూ చంద్రబాబు రోడ్‌షోలకు జన సందోహం రావటంతో తప్పుడు జీవోలను తీసుకువచ్చి సభలను అడ్డుకుంటుందని అన్నారు.

అస్తవ్యస్తం

### రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రతీకార రాజకీయాలతో రాష్ట్ర ప్రజలను శాంతి భద్రతలకు జగన్‌మోహన్‌రెడ్డి దూరం చేశాడని టిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అన్నారు. గుండుగొలనులో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాట్లా డారు. ప్రజలు ఆకలితో అలమటి స్తుంటే అన్న క్యాంటీన్‌లు కూల్చి వేశారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసి సీఎం ఆస్తులు కూడ బెట్టుకుంటున్నారన్నారు. సగటు ఉద్యోగులకు జీతాలు ఇవ్వ కుండా నరకం చూపిస్తున్నారు.

ఉత్సాహం

### కొయ్యలగూడెంలో రంగవల్లుల పోటీల సందడి

సంక్రాంతి సందర్భంగా కొయ్యల గూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ, మండల టీడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని కాలింగ పేట సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు.టిడిపి పట్టణ అధ్యక్షుడు జ్యేష్ఠ రామ కృష్ణ ఆర్థిక సహాయంతో పోటీ లను నిర్వహించారు. మహిళలు, యువతులు పాల్గొని తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లులను వేశారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

పాలన పక్కనపెట్టి ప్రతిపక్షాలపై దృష్టి కేంద్రీకరించే గొప్ప ప్రభుత్వమిది. చీకటి జీవోతో ప్రజాస్వామ్య గొంతు నొక్కాలని చూసింది. హైకోర్టు మొట్టికాయలతోనైనా బుద్ధి తెచ్చుకోవాలి.

- బచ్చుల అర్జునుడు, టిడిపి గన్నవరం ఇన్‌చార్జి



సంక్షిప్తం

పోరాటంగా

## జీవో నెంబరు 1 కాపీలు దహనం చేసిన టిడిపి నేతలు

జీవో నెంబర్ 1ను హైకోర్టు సస్పెండ్ చేయడం మంచి పరిణామమని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 1 కాపీలను శుక్రవారం భోగి మంటల్లో తగలబెట్టారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి, ప్రాథమిక హక్కులను కాలరాయడానికి జగన్ పభుత్వం ఈ జీవోను తీసుకొచ్చిందన్నారు.

పరిశీలనగా

## తమ్మిలేరు ప్రాజెక్టును పరిశీలించిన టిడిపి

రాష్ట్రంలోని తాగునీటి ప్రాజెక్టుల పనులను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని చాట్రాయి మండలం చీపురు గూడెం వద్ద ఉన్న తమ్మిలేరు అక్విడెక్టను శుక్రవారం దేవినేని ఉమా ఆధ్వర్యంలోని టిడిపి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ కాల్వలు తవ్విన మట్టి అమ్ముకుంటున్నారని. పనుల మెటీరియల్‌ను అమ్ముకుంటున్నారన్నారు.

ప్రత్యేకంగా

## మచిలీపట్నంలో టిడిపి బీసీ కమిటీ సమావేశం

టిడిపి కృష్ణాజిల్లా బీసీ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. మచిలీపట్నంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లాలోని టిడిపి బీసీ నాయకులు హాజరయ్యారు. టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, రాష్ట్ర బీసీ నాయకులు కొనకల జగన్నాథరావు, బొడ్డు వేణుగోపాలరావు, వీరంకి గురుమూర్తి, పిన్నింటి శ్రీనివాసరావు, బీసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల పెరుగుదలతో సామాన్యుడి జీవనం దుర్భరం

ఆవేదన

వైసిపి ప్రభుత్వం వచ్చాక పప్పు, ఉప్పు వంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రూ.500 ఉండే కరెంట్ చార్జీలు రూ.1,500 అయ్యాయని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. కేశినేని చిన్ని సౌజన్యంతో, బొండా ఉమా ఆధ్వర్యంలో విజయవాడలోని రాజరాజేశ్వరిపేట 57వ డివిజన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఇంటి, నీటి, చెత్తపై కూడా పన్ను వేస్తున్నారని, దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్వాసన వల్ల చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు పసిపిల్లలు తాగే పాల మీద లీటరుకు రూ.10 పెంచారని, గ్యాస్ బండ ధర రూ.1,130కు, కందిపప్పు రూ.70 నుంచి రూ.100 చేశారని పేర్కొన్నారు. ఇల్లు లేని వారికి సొంత గూడు కల్పించేందుకు చంద్రబాబు ప్రవేశపెట్టిన టిడ్కో ఇళ్లను ఎవరికీ అందకుండా చేశారన్నారు. టిడిపి హయాంలో రాజరాజేశ్వరి పేటలో పాకలు కాలినప్పుడు అందరికీ పక్కా ఇల్లు కట్టించి ఇచ్చామని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం వచ్చాక పేదల కోసం కట్టిన ఇళ్లు కూడా ఇవ్వకపోవడం సరికాదన్నారు.

ఆకాంక్ష

### అంతా సంతోషంగా పండుగ చేసుకోవాలి

సంక్రాంతికి ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని బొండా ఉమా అన్నారు. పండుగ పర్వదినాన ప్రతి ఇల్లు సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.



LISTEN

విజయవాడలోని రాజరాజేశ్వరిపేటలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, తదితరులు



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సత్తెనపల్లి నియోజకవర్గంలోని రూరల్ మండలం కట్టావారిపాలెం గ్రామంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు

మండిపాటు

## అప్పుల్లో ఆంధ్ర రాష్ట్రం.. కష్టాల్లో రాష్ట్రవాసులు

మూడున్నరేళ్ల వైసిపి పాలనలో అంతా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలేనని, అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. కష్టాల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఉన్నారని మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని రూరల్ మండలం కట్టావారిపాలెం గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంజనేయులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. జగన్ పాలనలో ఆంధ్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ధరలు పెరిగిపోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన కులానికి చెందిన తురకా అనిల్ అనే యువకుడు సెప్టిక్ గుంతలో పడి మరణిస్తే, ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షల చెక్కు వస్తే, అందులో 2.50 లక్షలు ఇస్తేనే చెక్కు ఇస్తామనటం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాల్సిన మంత్రులే నిషేధిత లాటరీల పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి దుర్మార్గపు పాలనను అంతమొందించటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

చైతన్యరథం



వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోంది. ఇసుక, మద్యం, పెట్రోలు, చెత్త పన్ను ఇలా ఒకటేమిటి, అన్ని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.

- ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్యే, పర్చూరు

https://www.telugudesam.org/

ఆలోచించండి

ఆశాభావం

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలి

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని 29వ డివిజన్ గద్దలగుంటలో టిడిపి నేతలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

తెలుసుకోండి

## వైసిపి పాలనలో చుక్కలనంటిన నిత్యావసర ధరలు

వెలిగండ్ల మండలం గుడిపాటి పల్లి పంచాయతీ వెన్నవారిపల్లెలో టిడిపి నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. కనిగిరి టిడిపి ఇన్చార్జి ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదల పై అవగాహన ప్రజలకు కల్పించారు.

దారుణం

## సంక్షేమంపేరుతో జనాల నోళ్లు నొక్కుతున్నారు

దర్శి 14వ వార్డులో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి వెళ్లి వైసిపి పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో జనం నోళ్లు నొక్కుతున్నారని విమర్శించారు.



LISTEN

గూడూరు నియోజకవర్గం, చిట్టమూరు మండలం, జీజీకే పాలెంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న గూడూరు ఇన్చార్జి డా॥ పాశిం సునీల్ కుమార్

# మార్కాపురం జిల్లా అయితేనే పశ్చిమ ప్రకాశం అభివృద్ధి

అభివృద్ధి జాడేది?

మార్కాపురం జిల్లా ఏర్పాటుతోనే పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. 'నమస్తే మార్కా పురం' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1వ వార్డులో ఆయన పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో మార్కాపురం జిల్లా కోసం టిడిపి ఆధ్వర్యంలో ఉద్యమం చేసినా వైసిపి నాయకులు ఉద్యమాన్ని అణచివేసి మార్కాపురం జిల్లా ఏర్పాటును అడ్డుకున్నారన్నారు. వైసిపి నాయకులు ఈ ప్రాంత అభివృద్ధి నిరోధకులుగా మారారన్నారు. నూతన జిల్లా ఏర్పాటుతో మార్కాపురం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేదన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేవన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తే టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందనీ, అప్పుడే వెంటనే వెంటనే మార్కాపురం జిల్లాను ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మార్కా పురం నియోజకవర్గ పోల్‌మేనేజ్‌మెంట్ కో-ఆర్డినే టర్ కందుల రామిరెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలీ, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దూదేకుల మస్తాన్, టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, గుంటక శ్రీనివాసరెడ్డి(లైట్) పాల్గొన్నారు.

ఇదే మన ఖర్మ

## రాష్ట్రంలో సైకో పాలన: కందుల

రాష్ట్రంలో సైకో పాలన సాగుతోందని కందుల పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో వైసిపి నాయకులు దోచుకుంటున్నారని, వచ్చే ఎన్నికలో వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గంలోని బేస్తవారిపేట పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని, గ్రామస్తులతో మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి: వేగేశ్న

బాపట్ల నియోజకవర్గంలో చేపట్టిన ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా బాపట్ల మండలంలోని స్టూవర్ట్‌పురం గ్రామంలో, బాపట్ల పట్టణంలోని 15, 20, 21 వార్డులలో నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఇంటింటికి వెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పార్టీ ఇచ్చిన సర్వే పత్రాలలో నింపి టిడిపి ద్వారా అండగా ఉంటామని భరోసా కల్పించారు. 15వ వార్డు భీమవారిపాలెం నందు జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకొని టీడీపీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వారికి వివరించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి పాలనలో అభివృద్ధి మచ్చుకు కూడా కనిపించడం లేదు. అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, కేసులు తప్ప పాలనపై దృష్టిపెట్టని ప్రభుత్వమిది.

- అమర్‌నాథ్‌రెడ్డి, టిడిపి చిత్తూరు జిల్లా నేత

## సంక్షిప్తం

ఆగ్రహం

### వైసిపి పాలనలో సామాన్యులపై మోయలేని భారం

వైసిపి పాలనలో సామాన్యులపై పన్నుల భారం పడిందని. నిత్యావసర వస్తువుల ధరలు పెంచారని, మైనారిటీలకు సంక్షేమ పథకాలను విస్మరించారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పుత్తా నరసింహారెడ్డి గురువారం కమలాపురంలోని ఆరో వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

ఆందోళన

### జమ్మలమడుగులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టిడిపి జమ్మలమడుగు నాయకులు మల్లెల లింగారెడ్డి, చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు శుక్రవారం జమ్మలమడుగులోని ఏడో వార్డులో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఆవేదన

### ప్రభుత్వ పాలనలో సామాన్యులకు అన్నీ ఇబ్బందులే

తిరుపతి జిల్లాలోని డక్కిలి మండలం ఆల్తూరుపాడు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరికీ మనశ్శాంతి లేకుండా పోయిందని, సామాన్య ప్రజలతో పాటు రైతులు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు ఎవరూ సంతోషంగా లేరన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా శుక్రవారం కమలాపురం మునిసిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

భరోసా

### వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం

వైసిపి ప్రభుత్వ హయాంలో సామాన్యులు అన్ని రకాలు ఇబ్బందులు పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన ప్రొద్దుటూరు మునిసిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డులో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలు తీరుతాయని ధైర్యం చెప్పారు.

# జగన్ పాలనలో సందడి లేని సంక్రాంతి : అధిక ధరలతో అన్నీ అవస్థలే

టిడిపి కడప నగర నాయకులు కొండా సుబ్బయ్య, లింగాల శివశంకర్‌రెడ్డి మండిపాటు

జగన్ పాలనలో ప్రజలు సంతోషంగా పండుగలు జరుపుకోలేని స్థితిలో ఉన్నారని టిడిపి కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, న్యాయవాది లింగాల శివశంకర్‌రెడ్డి అన్నారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాల పేరిట అధిక ధరలతో సామాన్యుడి నడ్డి విరిచేశారన్నారు. చంద్రబాబు హయాంలో చంద్రన్న క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక ఇచ్చేవారని. పేదలందరూ సంతోషంగా పండుగలు చేసుకునే వారన్నారు. జగన్ పాలనలో సామాన్యుడు తాగే పాలు, పెరుగు ధరలు కూడా పెరిగిపోయాయని చెప్పారు. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, అధిక ధరలతో సగటు మనిషి ఇబ్బందులు పడుతున్నాడన్నారు. జగన్ పాలనలో పండుగల సందడి లేదన్నారు. రెండు, మూడు జతల బట్టలు కొనేవారు నేడు పిల్లలకు కూడా కొనలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్ టికెట్ ధరలు పెరిగి ఇతర ఊర్ల నుంచి ప్రజలు సొంతూరుకు రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దర్జీలకు పనులు లేక అల్లాడిపోతున్నారన్నారు.

ఆవేదన

### ఊర్లలో పండుగ సందడి ఏదీ?

ఊర్లలో సంక్రాంతి సంబరాలు కనిపించడం లేదని, వ్యాపారాలు లేక, ఆదాయాలు లేక, పనులు లేక, సంతోషం లేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నుల మోతతో ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందన్నారు.



LISTEN

చిత్తూరు జిల్లాలో అధికార పార్టీ నాయకుల అరాచకాలపై ఎస్పీ రిషాంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

# రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజల కష్టాలు భోగిమంటల్లో కాలిబూడిదవ్వాలని, రైతుకు శుభం జరగాలని, తెలుగునాట ప్రతి లోగిలి కొత్త వెలుగులు నింపుకుని భోగభాగ్యాలతో కళకళలాడాలని కోరుకుంటూ... భోగి పండుగ శుభాకాంక్షలు. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఆత్మీయ సమావేశానికి హాజరైన కొనకళ్ల నారాయణ, కొల్లు రవీంద్ర, కాగిత కృష్ణప్రసాద్ ఇతర టిడిపి నాయకులు

డిమాండ్

## శాఖల గురించి అవగాహన లేని మంత్రులు

తమ శాఖల పురోగతి గురించి ఏనాడు మాట్లాడని మంత్రులంతా చంద్రబాబు, పవన్‌పై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిసి ప్రజా సమస్యలపై పోరాడదాం అంటే వైసీపీ పాలకులకు ఉలుకుఎందుకు అని ప్రశ్నించారు. ఆ ఇద్దరూ కలవకూడదని పాలకులు జీవో నెంబర్ 2 ఏమైనా తెస్తారేమోనంటూ ఎద్దేవా చేశారు. గత కొన్ని నెలల నుంచి అనేక గ్రామాలలో పర్యటిస్తే ప్రజల సమస్యలేంటి, గ్రామాల సమస్యలు ఏమిటి, ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఏ విధంగా నష్టపోతున్నారో నష్టపోయిన ప్రజానీకం ఏ విధంగా లాభపడతారో ప్రజల వద్దకు తిరుగుతూ పలు సమస్యలు తెలుసుకున్నాను అన్నారు. ప్రతి పంచాయతీకి సెక్రటరి వీఆర్వోలను పరపాలనాపరంగా నియమించాలన్నారు.

పడకేసిన పాలన

## పండుగవేళ గ్రామాల్లో చీకట్లు

వీధి దీపాలు మార్చలేని దుస్థితి
నిస్సహాయస్థితిలో పంచాయతీ సర్పంచ్‌లు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని చెప్పుకునే ప్రభుత్వం మాండూస్ తుపాను బారిన పడిన జిల్లాలవైపు కన్నెత్తి చూడటం లేదు. కనీసం తెలుగువారి పెద్ద పండుగకైనా గ్రామాల్లో వీధి దీపాల వెలుగులు వీరజిమ్ముతాయని ఆశతో ఉన్న గ్రామస్తులకు అంధకారమే మిగలనుంది. కనీసం వీధి దీపాలు వేయలేని దుస్థితిలోకి స్థానిక సంస్థలు చేరిపోయాయి. తుపాను తర్వాత అపారిశుధ్యం వేధిస్తున్నా.. దోమల ఉధృతి నెలకొన్నా మురుగు కాల్వల్లో కనీసం పూడికతీసే పరిస్థితి లేదు. బ్లీచింగ్ చల్లి ఫాగింగ్ చేయలేని దుస్థితి. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు బిగపట్టడంతో సర్పంచులు చేతులెత్తేస్తున్నారు. కేంద్రం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులతో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం నిర్వహణ, వాననీటి సంరక్షణకు 60 శాతం మేర ఖర్చు చేయాల్సి ఉంది. ఇతర అవసరాలకు 40 శాతం వాడుకోవచ్చు. 14వ ఆర్థిక సంఘం సంబంధించిన రెండో విడత నిధులు గతేడాది సెప్టెంబరులో విడుదల చేయగా అప్పట్లో కరెంటు బిల్లుల కోసం ప్రభుత్వం పెద్దఎత్తున వెనక్కి తీసుకుంది. మిగిలిన నిధులు జనవరి మొదటి వారంలో రావాల్సి ఉండగా ఆ ఊసేలేక పనులు ఆగిపోయాయి. సర్పంచులుగా ఎన్నికై రెండేళ్లు కావస్తున్నా ఆర్థిక సంఘం నిధుల కోసం అడుక్కోవాల్సి వస్తోంది. గత టిడిపి పాలనలో రూ.కోట్లలో గ్రాంట్ అందజేయగా సీసీ రహదారులు, ఎల్ఈడీ దీపాల ఏర్పాటు జరిగింది. ప్రస్తుతం వీధి దీపాల నిర్వహణకు సర్పంచులు అప్పులు చేయాల్సి వస్తోంది. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండలం బంగారంపేట పంచాయతీలో 50 వరకు దీపాలు పిడుగులు, ఇతర సమస్యలతో కాలిపోయాయి. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. అందుకు రూ.1.25 లక్షల అవసరం ఉంది. కనీసం మరమ్మతులకు పైసా అందుబాటులో లేదు. గూడూరు నియోజకవర్గంలోని పంచాయతీ నిధులు అరకొరగా వస్తున్నా తాత్కాలిక పనులతో వదిలేస్తున్నారు.

యువగళం

## ధర్మవరంలో పోస్టర్ విడుదల

నారా లోకేష్ ఈ నెల 27నుంచి ప్రారంభించే పాదయాత్రకు మద్దతుగా శుక్రవారం ధర్మవరం టిడిపి కార్యాలయంలో తెలుగుయువత నాయకులు యువగళం పోస్టర్లను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో విజయ్ చౌదరి, తిరుమలేశ్, తోట వాసుదేవా, మధుసూధన్, ఉపాధ్యక్షులు సంగల బాలు, లోకేష్, లింగమయ్య, యుగంధర్ , మండల తెలుగుయువత నాయకులు , చిరంజీవి, పోతుగుంట హరి, పవన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



వైరాగ్యం

## టిడిపి ఆదరణకు వైసిపిలో వైరాగ్యం

టిడిపికి వస్తున్న ఆదరణకు వైసిపిలో వైరాగ్యం నెలకొందని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలోకి 10 కుటుంబాలను కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కుమార్, పుల్లయ్య, ఓబులేసు, త్యాగరాజు, విజయ్, యోహాన్, శేఖర్ ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాజశేఖర్, లోకేష్, ముద్దనూరు హరి, పుల్లయ్య, విజయ్, త్యాగరాజు, తదితరులు పార్టీలో చేరారు.

# ప్రాజెక్టులు పూర్తి కావాలంటే చంద్రబాబు రావాల్సిందే

రాష్ట్రంలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలంటే టిడిపి అధికారంలోని రావాల్సిందేనని మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో కలిసి తమ్మిలేరు అక్విడేట్‌ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ప్రాజెక్టుల మీద ప్రగల్భాలు పలికిన వైసిపి ప్రభుత్వం రైతులను నిండా ముంచారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అవ్వాలంటే సైకిల్ రావాలి సైకో పాలన పోవాలి, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి అవ్వాలంటే సైకిల్ రావాలి సైకో పోవాలి అని రైతాంగం నినదిస్తున్నారన్నారు.



LISTEN

తమ్మిలేరు అక్విడేట్ పరిశీలించిన టిడిపి బృందం, ముద్దరబోయిన, దేవినేని ఉమ తదితరులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1937



నటభూషణ శోభన్‌బాబు జయంతి. కుటుంబ, నవలా చిత్రాల కథానాయకునిగా మహిళా అభిమానులను సంపాదించుకున్నారు.

40 వసంతాల తెలుగుదేశం


# చైతన్యరథం

శనివారం, 14 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



నర్తనశాల

1963లో 40 సం॥ వయస్సులో నర్తనశాల చిత్రంలోని బృహన్నల పాత్ర కోసం వెంపటి చిన్నసత్యం గారి దగ్గర కూచిపూడి నృత్యం అభ్యసించారు ఎన్.టి.ఆర్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## అస్మదీయుల కోసం నాణ్యతపై రాజీ

వైసిపి ప్రభుత్వం ఏ పని చేసిన జగమే మాయ మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభుత్వ పెద్దలకు పెద్ద ప్రయోజనమే ఉంటుంది. ఇందుకు తాజా ఉదాహరణ అంగన్ వాడీలకు సరుకులు సరఫరా చేసే టెండర్ వ్యవహారం. ఈ కేంద్రాలకు మూడేళ్లుగా ఒకే కంపెనీ సరుకులు సరఫరా చేస్తున్నది. ఈ కంపెనీ కూడా వైసిపి పెద్దల నిర్వహణలోనే ఉన్నది కావడం గమమార్గం. ఏం జరిగిందో ఏమో గానీ ఆ సరుకులలో నాణ్యత ఉండడం లేదన్న విషయం తెరపైకి తెచ్చారు. అందుకు ఒక కమిటీ వేసి దాని సలహా మేరకు కొత్తగా టెండర్లు పిలవాలని నిర్ణయించారు. ఇంతవరకు బాగానే ఉంది. ఇందులో ఒక మెలిక పెట్టారు. టెండర్ దారులు కొత్తవారై ఉండాలంటూనే సరుకుల సరఫరాలో రెండేళ్ల అనుభవం తప్పనిసరి అన్నది దాని సారాంశం. కొత్తవారు అంటారు, అనుభవం కావాలంటారు. ఇదేమి విచిత్రమో అర్థం కాదు. ఎవరికి లాభం చేయడానికో తెలియదు. కొత్త మెలికతో టెండర్లు దాఖలుకు ఎవరు ముందుకు రాలేదు. దానితో వాటిని రద్దుచేసి మళ్లీ ఆహ్వానించారు ఈ డ్రామా అంతా ఎందుకని ఎందుకన్నది అంటూ బట్టని ప్రశ్న. అంగన్ వాడీలలో సరుకులు చేసే పథకాల్లో కేంద్రం వాటా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బిల్లులు సకాలంలో చేతికి అందుతాయి. ఇంతా చేసి మొదటి నుంచి సరఫరా చేస్తున్నా కంపెనీకే ఇవ్వాలని నిర్ణయించారు. అంటే నాణ్యతకు తిలోదకాలు ఇచ్చినట్టే కదా. మరి అటువంటి అప్పుడు ఈ డ్రామా అంతా ఎందుకట?

## ఇసుక దొరకడం గగనమాయేను

ప్రజలకు ఇసుక కష్టాలు లేకుండా చేస్తానని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చి మూడున్నరేళ్ళు గడచిన ఆ హామీ ఇంకా గాలిలోనే చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం ఇసుక బంగారమై పోయి ప్రజలకు చుక్కలు చూపిస్తూనే ఉంది. గతంలో లారీ ఇసుక ధర రూ.8వేలు ఉంటే ప్రస్తుతానికి రూ.35 వేల పైచిలుకు ధర పలుకుతుంది. గతంలో ఆన్ లైన్ లో దొరికే ఇసుక ఇప్పుడు అందుబాటులో లేకుండానే పోయింది. భవన నిర్మాణదారులు దళారులను ఆశ్రయించవలసిన దుస్థితి ఏర్పడింది. ఇసుకను రాష్ట్ర సరిహద్దులు దాటనివ్వమంటూ సీఎం చేసిన శపథాలు ఇసుకలో కూరుకోనిపోయాయి. రోజూ రాష్ట్రం నుంచి కోట్ల రూపాయల విలువైన ఇసుక రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లిపోతూ వైసిపి నేతల ఖజానాలు నింపుతోంది.

# నందమూరి బాలకృష్ణ: ఏ రంగంలోనైనా 'అన్ స్టాపబుల్'




శ్రీనివాస ప్రసాద్

నందమూరి బాలకృష్ణ. సినీ, రాజకీయ రంగాలలో విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. సినీరంగంలో అగ్రగామి హీరోల్లో ఒకరుగా వెలుగొందుతున్నప్పటికీ ఏమాత్రం భేషజాలకు పోని వ్యక్తిత్వం బాలకృష్ణది. నటునిగా, రాజకీయ నాయకునిగా మాత్రమే కాదు, సేవారంగంలోనూ బాలకృష్ణ తన విశిష్టతను చాటుకున్నారు. బసవరామాతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ చైర్మన్‌గా బాలకృష్ణ అందిస్తున్న సేవలు ఖండాంతరాలకు వ్యాపించాయి. ఎన్టీఆర్ తనయునిగా సినీ అరంగేట్రం చేసిన



బాలకృష్ణ, స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదిగి తెలుగు సినీచరిత్రలో తనకంటూ ప్రత్యేకంగా ఒక పేజీ సృష్టించుకున్నారు. బాలకృష్ణ హీరోగా నటించి తాజాగా విడుదలైన వీరసింహారెడ్డి చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ఆ చిత్రంలో బాలకృష్ణ పలికిన డైలాగులు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. దానిపై ప్రభుత్వ వైఖరి ఏవిధంగా వున్నప్పటికీ ఇటీవలి కాలంలో బాలకృష్ణ సరికొత్త ఒరవడికి నాంది పలికారు. అన్ స్టాపబుల్ షోతో బాలకృష్ణలోని సరికొత్త కోణం ఆవిష్కృతం అయింది. అప్పటివరకు మాస్ ప్రేక్షకులకు దగ్గరైన బాలకృష్ణ, ఆ షోతో అన్నివర్గాలకు, ప్రత్యేకించి కుటుంబ ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. అంతేగాక అభిమాన సంఘాల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పారు. ప్రధానంగా గతంలో ఎడమొహం, పెడమొహంగా వుండే నందమూరి, మెగా అభిమాన సంఘాలు, అన్ స్టాపబుల్ షో తర్వాత చెట్టాపట్టాల్ వేసుకునే పరిస్థితి నెలకొనివుంది. పవన్ కళ్యాణ్, ప్రభాస లతో బాలకృష్ణ చేసిన షో వారి అభిమానులను సైతం మంత్రముగ్ధులను చేసింది. దీంతో వారి అభిమాన సంఘాల మధ్య సైతం సానుకూల వాతావరణం ఏర్పడింది. అభిమాన సంఘాల మధ్య ఈ రకమైన వాతావరణం ఏర్పడేందుకు బాలకృష్ణ వ్యక్తిత్వం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఎంత ఉన్నత స్థానంలో వున్నప్పటికీ బాలకృష్ణ లోని సభ్యత, సంస్కారం, ప్రవర్తన ఎంతటి వారినైనా కట్టిపడేస్తాయి. బుల్లితెర, వెండితెర, రాజకీయ యవనికలపై బాలకృష్ణ అన్ స్టాపబుల్ గానే వున్నారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



దళితులు, బిసిలను ఒక్క ఛాన్స్ అంటూ ఓట్లు వేయించుకుని వారిని నట్టేటా ముంచారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ నిధులు ఆపాని ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది.

- జి.వి.ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే

ఏమన్నారంటే



## జగన్ సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలే: జివిరెడ్డి

పారిశ్రామిక పెట్టుబడులపై జగన్ సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలే అని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జి.వి.రెడ్డి ఆరోపించారు. టిడిపి హయాంలో వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, సుమారు 5లక్షల వరకు ఉద్యోగాలు వచ్చాయని అసెంబ్లీ సాక్షిగా దివంగత మంత్రి మేకపాటి చెప్పారన్నారు. జగన్ తన సొంత పత్రిక రాసే రాతలు నిజమో కాదో తెలుసుకోవాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా మంత్రి చేప్పే మాటలకు, తన సొంత పేపరులో రాసే రాతలకు పొంతన లేదన్నారు. స్థానికులు 75శాతం ఉద్యోగాలు ఇస్తామని తెచ్చిన జివో ప్రకారం ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. ఉద్యోగాల పేరిట యువతను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.



## ఎన్నికల కోసం ఎదురు చూస్తున్న రాష్ట్ర ప్రజలు: అఖిలప్రియా

రాష్ట్రంలోని ప్రజలందరూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయో అని ఆసక్తితో ఎదురుచూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా అన్నారు. ప్రజా సమస్యల తీర్చే చంద్రబాబును సిఎం ఎప్పుడు చేద్దామాని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుబడిపోయిందన్నారు. యువత ఎక్కువగా నమ్మి జగన్‌కు ఓట్లు వేస్తే వారిని మోసం చేసారని దుయ్యబట్టారు. జగన్ పాలనంతా డైవర్షన్ చేయడానికి, మహిళలను ఇబ్బంది పెట్టే విధంగా ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సిఎం కావాల్సిందేన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యమన్నారు.



## రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యంగం అమలు చేయాలి: అచ్చెన్న

జీవో 1 హైకోర్టు సస్పెండ్ చేయడంపై రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు కోసం తీసుకొచ్చిన ఇలాంటి జీవోలు న్యాయస్థానాల్లో నిలబడవన్నారు. సైకో పాలనకు స్వస్తి చెప్పి ప్రజాభిష్టం మేరకు పాలన చేయాలని హితవు పలికారు. అధికార మదంలో మితిమీరి ప్రవర్తిస్తే చరిత్రపుటల్లో మాయనిమచ్చగా మిగిలిపోక తప్పదని హెచ్చరించారు. ప్రజావ్యతిరేక పాలన సాగించిన హిట్లర్, ముస్సోలిని నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని గుర్తుచేశారు.



## జగన్ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యం: దేవినేని ఉమా

జగన్ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమైపోయాయని మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. చీకటి జీవో సస్పెండ్ జగన్ పాలనకు చెంపపెట్టు లాంటిందన్నారు. లోకేశ్ పాదయాత్రకు అడ్డుకట్ట వేయాలని తెచ్చిన జీవోను కోర్టు సస్పెండ్ చేయడం హర్షదాయకమన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జనాన్ని చూసి భయపడి చీకటి జీవో తీసుకొచ్చారన్నారు. జగన్ పాలనలో రైతులకు కన్నీళ్లే గతి అయ్యాయన్నారు. పండించిన ధాన్యాన్ని అమ్ముకునే స్థితి లేకుండా చేసారన్నారు. యువతను మోసం చేసారన్నారు. జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను మోసం చేసారన్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని ప్రజలకు భరోసా ఇచ్చారు.



LISTEN

భోగి మంటల్లోకి పాతసామాను ఎందుకు అమలు కాని పాలకులు హామీలు ఉండగా



LISTEN

పల్లెలు సంక్రాంతి పండుగ వాతావరణం మొదలయ్యింది గ్రామాల్లో హరిదాసు మేళం హరిదాసు కీర్తనలతో ప్రతి పల్లె కోలాహలం.

# తియ్యటి విషం

## బహిరంగ మార్కెట్‌లో కల్తీ బెల్లం

ఆవేదన

బెల్లం, ఈ మాట వింటనే నోరూరుతోంది అలాగని నోట్లో పెట్టామా అంతే సంగతి ఎందుకంటే డైరెక్ట్‌గా విషం తిన్నట్టే మరి అవునా అని ఆశ్చర్యపోవద్దు.. ఇది నిజం.. ప్రస్తుతం కల్తీ కానిది ఏదీ లేదు.. అందులో బెల్లమూ ఒకటి.. పంచదారనుంచి బెల్లం తయారు చేస్తున్నారు. పురుగు మందుల్లో వినియోగించే సూపర్ పాస్పేట్.. బట్టల పరిశ్రమల్లో వినియోగించే హైడ్రోస్ వంటి హానికర రసాయనాలతో బెల్లం తయారుచేసి బహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్నారు. వినియోగదారుల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. అయినా పట్టించుకున్నవారే లేరు. బెల్లం పోషకాల గని అయిన అనారోగ్యానికి కేంద్ర భూతమవుతున్నా తియ్యని విషంగా మారి ప్రజారోగ్యానికి ముప్పు కలిగిస్తున్న హానికర రసాయనాల వినియోగంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాల్సి ఉంది. ఈ తియ్యని బెల్లం కాస్తా తియ్యని విషంగా మారి మనిషి కిడ్నీ, నాడీ వ్యవస్థను దెబ్బ తీస్తోంది. మనిషికి రకరకాల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవు తాని వైద్యులు పేర్కొంటున్నారు. దీంతో ఏ అలవాటు లేని వారు సైతం రోగాల బారిన పడుతున్నారు.




చైతన్యరథం
https://www.telugudesam.org/

మురుగునీటి వసతి ఉన్న అన్ని రకాల నేలల్లో పాలకూర సాగు చేయవచ్చు. ఇసుక నేలలు, ఒండ్రు నేలలూ అనుకూలంగా ఉంటాయి. ఆమ్ల నేలలో పెరుగుదల తక్కువగా ఉంటుంది.



# పాలకూర సాగు ఆదాయం బహు బాగు

ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లోని ఓ రైతు తన తండ్రి కాలం నుండి వస్తున్న సాంప్రదాయ వ్యవసాయాన్ని చేయడం మొదలు పెట్టాడు. అయితే వ్యవసాయంతో తమ అవసరాలకు తీరి లాభాలను ఆర్జించడం కష్టంగా మారింది. దీంతో లక్నోలో జరిగిన సెమినార్‌లో పాలకూర సాగు గురించి తెలుసుకున్నాడు. ఆ తర్వాత పాలకూర సాగు చేశాడు. గత 3 సంవత్సరాలుగా పాలకూర సాగు చేస్తున్నాడు. బచ్చలి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభదాయకమైన పంటగా నిరూపిస్తూ పొలంలో పచ్చని పంటను చూసి రైతు హృదయం ఉప్పొంగుతోంది. రైతు ఆర్థిక స్థితిగతులు పటిష్టం కావడానికి ఇది వాణిజ్య పంట అని, నెలకు 3 సార్లు పంట పండుతుందని ఆ రైతు అన్నారు. పాలకూర పంట తన జేబుని నింపుతుందని డబ్బుకి లోటు రాలేదని చెప్పారు. సుమారు హెక్టారులో పాలకూర విత్తడంతో మంచి లాభం వస్తోందని ఆ రైతు తెలిపారు.





పాడిపంట

## చలికాలంలో చెరకులో తుప్పు తెగులు; నివారణ చర్యలు

చలికాలంలో చెరకు తోటలను 'తుప్పు తెగులు' తీవ్రంగా నష్టపరుస్తుంది. చల్లటి వాతావరణం, మంచు వల్ల గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు తెగులు మరింతగా వృద్ధి చెందుతుంది. పంట తొలిదశ నుంచి తోట నరికే వరకూ ఏ దశలోనైనా ఈ తెగులు వచ్చే అవకాశం ఉంటుంది. నత్రజని ఎరువును అధిక మోతాదులో వాడితే తెగులు ఉధృతి మరింత పెరుగుతుంది. తెగులు సోకిన మొక్కల్లో ఆకు అడుగుభాగంలో పసుపు లేదా నారింజ రంగులో బొబ్బలు ఏర్పడతాయి. ఒక మొక్క నుంచి ఇంకో మొక్కకు చేనులో 70% మొక్కలకు ఈ తెగులు వ్యాపిస్తుంది. దూరం నుంచి చూస్తే తెగులు సోకిన మొక్కలు ముదురు గోధుమ రంగులో కనిపిస్తాయి. దీని నివారణ కోసం లీటర్ నీటిలో 3 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక మి.లీ. ట్రైడిమార్ఫ్ కలిపి పిచికారీ చేసుకోవాలి.

నేటిమాట

## 'కాక్సిడయోసిస్'తో కోళ్ల పరిశ్రమకు తీవ్రనష్టం

బ్రాయిలర్ కోళ్ల పరిశ్రమను తీవ్ర నష్టానికి గురిచేసే వ్యాధుల్లో 'కాక్సిడయోసిస్' ఒకటి. 'ప్రొటోజోవా'తో ఈ వ్యాధి వ్యాపిస్తుంది. రోగం వచ్చిన కోళ్లలో అధికంగా మృత్యువాత పడుతాయి. కోలుకున్న పిల్లల్లో బరువు పెరుగుదల నిలిచిపోతుంది. దీంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. మేతతోపాటు 'కాక్సిడయోస్టాట్' సరైన మోతాదులో వాడకుంటే ఈ వ్యాధి వస్తుంది. 11 రోజుల పిల్లల నుంచి 8 వారాల కోడి దాకా ఎప్పుడైనా ఈ వ్యాధి సోకవచ్చు. వ్యాధికి గురైన పిల్లలు సుస్తీగా ఉంటాయి. ఎప్పుడూ మూలల్లో దాగి కనిపిస్తాయి. ఎరుపు రంగులో రెట్ట వేస్తాయి. మేత, నీటిని తక్కువగా తీసుకుంటాయి. మేతతోపాటు నీటిలోనూ 'కాక్సిడయోస్టాట్' మందులను తగిన మోతాదులో వాడితే ఈ రోగాన్ని నివారించవచ్చు.



పంట ధరలు

| | | | |
|---|---|---|---|
| | | బంగాళాదుంప | 30 |
| ఉల్లిపాయలు | 23 | క్యాబేజీ | 15 |
| టమోటా | 14 | అల్లం | 82 |
| పచ్చిమిరపకాయలు | 20 | వంకాయలు | 14 |
| బీటరూట్ | 24 | దోసకాయ | 30 |
| క్యారెట్ | 25 | వెల్లుల్లి | 102 |

## పూల మొక్కల పెంపకంలో మెళకువలు

ఏ శుభకార్యానికైనా పూలు తప్పనిసరి. పెద్ద పెద్ద ఫంక్షన్లకైతే మార్కెట్‌తో కొనకతప్పదు.. ఇంట్లో జరిగే కార్యక్రమాల కోసం మన పెరట్లోనే పెంచుకుంటే మార్కెట్లో అధిక ధరలు వెచ్చించాల్సిన అవసరం ఉండదు. మరి మన ఇంట్లోని గార్డెన్‌లో పూల మొక్కలు ఏపుగా పెరగాలంటే మొక్కల ఎంపిక చాలా ముఖ్యం. మనం ఉండే ప్రాంతం, వాతావరణం పూల మొక్కల పెంపకానికి అనువుగా ఉండేలా చూసుకోవాలి. నేల స్వభావాన్ని లెక్కలోకి తీసుకోవాలి. సారవంతమైన నేలలో కలుపు లేకుండా చూసుకోవాలి. మొక్కలు నాటే స్థలంలో కంపోస్టు ఎరువులు వాడాలి. క్రమ పద్ధతి ప్రకారం పూల మొక్కలకు నీరు అందించే విధానాన్ని సిద్ధం చేసుకోవాలి. నీరు అధిక మొత్తంలో నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలి. పూల మొక్కల చెంత చెత్త చెదారం, ఎండి రాలిన ఆకులు, పూలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలి.



జాతీయం


చైతన్యరథం

https://www.telugudesam.org/

యువతే దేశానికి చోదక శక్తి. దేశాభివృద్ధిలో రానున్న 25 సంవత్సరాలు కీలకం. యువత కలలు, వారి ఆకాంక్షలే భారతదేశ దశ, దిశలను నిర్ణయిస్తాయి.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి






# జోషిమఠ్‌పై ఇస్రో నివేదిక 12 రోజుల్లో కుంగిన భూమి 5.4 సెం.మి.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) విడుదల చేసిన ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ ఉపగ్రహ చిత్రాలు జనవరి 2న సంభవించిన ప్రమాదం కారణంగా హిమాలయ పట్టణం కేవలం 12 రోజుల్లో 5.4 సెంటీమీటర్ల వేగంతో కుంగిందని చూపిస్తోంది. బద్రీనాథ్, హేమ్‌కుండ్ సాహిబ్, అంతర్జాతీయ స్కీయింగ్ గమ్యస్థానం ఔలి వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు ప్రవేశ ద్వారమైన జోషిమఠ్ భూమి క్షీణత కారణంగా పెద్ద సవాలును ఎదుర్కొంటోంది. ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) ప్రాథమిక అధ్యయనం ప్రకారం 2022 ఏప్రిల్- నవంబర్ మధ్య భూమి క్షీణత నెమ్మదిగా ఉంది. ఈ సమయంలో జోషిమఠ్ 8.9 సెం.మీ. కుంగింది. కానీ 2022 డిసెంబర్ 27- 2023 జనవరి 8 మధ్య, భూమి క్షీణత తీవ్రత పెరిగింది. ఈ 12 రోజుల్లో పట్టణం 5.4 సెం.మీ కుంగింది. కొన్ని రోజుల వ్యవధిలో ఈ ప్రాంతం దాదాపు 5 సెం.మీ తగ్గింది. క్షీణత ప్రాంత పరిధి కూడా పెరిగింది. కానీ అది జోషిమఠ్ పట్టణం మధ్య భాగానికి మాత్రమే పరిమితమైందని ఇస్రో నివేదిక పేర్కొంది. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ఆర్‌కే సింగ్, భూపేంద్ర యాదవ్, గజేంద్ర సింగ్ షెకావత్‌తో పాటు ఉన్నతాధికారులు హాజరైన సమావేశంలో మంత్రి అమిత్ షా  జోషిమఠ్‌లో పరిస్థితిని, ప్రజల కష్టాలను తీర్చేందుకు తీసుకున్న చర్యలను పర్యవేక్షించారు. 589 మంది సభ్యులతో కూడిన మొత్తం 169 కుటుంబాలను ఇప్పటివరకు సహాయ కేంద్రాలకు తరలించారు.42 బాధిత కుటుంబాలకు సాయమందించారు.

ఊరట

## వ్యాపమ్ కేసులో ఆనంద్‌రాయ్‌కు బెయిల్ మంజూరు

వ్యాపమ్ కుంభకోణంలో విజిల్ బ్లోయర్ డాక్టర్ ఆనంద్ రాయ్‌కు సుప్రీంకోర్టు  శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డిప్యూటీ సెక్రటరీ లక్ష్మణ్ సింగ్ మార్కమ్‌పై పరువు నష్టం కలిగించే ఫేస్‌బుక్ పోస్ట్‌పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆయనను అరెస్టు చేశారు. షరతులకు లోబడి డాక్టర్ రాయ్‌కు బెయిల్ మంజూరు చేసింది.



అక్రమం

## ఛత్తీస్‌ఘడ్‌లో బొగ్గు స్కామ్: ఐఏఎస్‌పై ఈడీ దాడులు

ఛత్తీస్‌గఢ్‌లోని ఒక ఐఏఎస్ అధికారి సహా పలు స్థావరాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం తాజా దాడులు నిర్వహించింది, ఇందులో ఐఏఎస్ అధికారి. ఇతర ప్రదేశాల్లో ఆరోపించిన బొగ్గు లెవీపై మనీలాండరింగ్ దర్యాప్తు కొనసాగుతోంది. రాయ్‌పూర్, జార్ఖండ్‌లోని కోర్బా, దుర్గ్, రాంచీ, బెంగళూరులో సోదాలు జరుగుతున్నాయి.



తీవ్రవాదం

## భద్రతాదళాలపై నక్సల్స్ కాల్పులు

మావోయిస్ట్ ప్రేరేపించిన మందుపాతరకు గాయపడిన గాయపడిన జవాన్‌ను ఆసుపత్రికి తరలించారు.భద్రతాదళాలకు, నక్సల్స్‌కు జరిగిన కాల్పుల ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాంచీలోని చైబాసాలోని దట్టమైన అడవిలో సీపీఐ (మావోయిస్ట్) ప్రేరేపించిన ఈఐడీ (ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్) పేలుడు ఘటన చేసుకుంది. సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు  తెలిపారు.

పాలనపై..

## 31 నుంచి ఏప్రిల్ 6 వరకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31న ప్రారంభమై ఏప్రిల్ 6 వరకు కొనసాగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి శుక్రవారం ప్రకటించారు. రాష్ట్రపతి ప్రసంగం,  కేంద్రబడ్జెట్, ఇతర అంశాలపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలుంటాయి. 2023 బడ్జెట్ సమావేశాల సమయంలో సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు గ్రాంట్‌ల కోసం డిమాండ్లను పరిశీలించడానికి, వారి మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన నివేదికలను రూపొందించడానికి వీలుగా ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకు విరామం ఉంటుందని ఆయన ట్వీట్ చేశారు. ఫిబ్రవరి 1న తన ఐదవ వరుస బడ్జెట్‌ను సీతారామన్ సమర్పించాల్సి ఉంది.

ప్రమాదం

## నాసిక్‌లో బస్సు, ట్రక్కు ఢీకొని 10 మంది మృతి

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో శుక్రవారం ఉదయం వేగంగా వెళ్తున్న బస్సు, ట్రక్కును ఢీకొనడంతో పదిమంది మృతి చెందగా, 20 మంది గాయపడినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ప్రైవేట్ లగ్జరీ బస్సు థానే జిల్లాలోని అంబర్‌నాథ్‌కు చెందిన కంపెనీ ఉద్యోగులతో అహ్మద్‌నగర్ జిల్లాలోని ఆలయ పట్టణం షిర్డీకి వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ముంబైకి 180 కిలోమీటర్ల దూరంలో నాసిక్‌లోని సిన్నార్ తహసీల్‌లోని పఠారే శివర్ సమీపంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు.

చైనా, అంగోలా నిబద్ధతగల మిత్రదేశాలు. మంచి అవగాహనతో పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగుతున్నాయి. రెండు దేశాలకు అనేక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి. - జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు






LISTEN

వాషింగ్టన్‌లో క్లాసిఫైడ్ అనేది వివాదానికి పర్యాయపదంగా భావిస్తారు. పరిస్థితులు చట్టపరంగా భిన్నమైనప్పటికీ బైడెన్‌తో ముడిపడి ఉన్న రెండు వేర్వేరు ప్రదేశాల్లో రహస్య పత్రాలు కనుగొనడం.

# బైడెన్ ఇంట్లో మరిన్ని పత్రాలు

## విచారణకు ప్రత్యేక న్యాయవాది నియామకం

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రహస్య పత్రాలు, సమాచారాన్ని "చాలా సీరియస్‌గా తీసుకుంటారని వైట్ హౌస్ తెలిపింది. అతని నివాసాలు, ప్రైవేట్ కార్యాలయాలలో మరిన్ని రహస్య పత్రాలు దొరికాయి. డీసీలోని పెన్ బైడెన్ సెంటర్, డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లోని బైడెన్స్ వ్యక్తిగత నివాసంలో రహస్య పత్రాల లభ్యంపై దర్యాప్తు చేయడానికి అటార్నీ జనరల్ ప్రత్యేక న్యాయవాది రాబర్ట్ హర్‌ను నియమించారు. అమెరికన్ ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యమని. రహస్య పత్రాలు, సమాచారాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటానని అధ్యక్షుడు చెప్పారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్-పియర్ గురువారం తన రోజువారీ వార్తా సమావేశంలో విలేకరులతో అన్నారు. జో బైడెన్ పత్రాలను పరిశోధించడానికి యుఎస్ అటార్నీ జనరల్ ప్రత్యేక న్యాయవాదిని నియమించారు ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయం నుంచి వర్గీకరించబడిన గుర్తులతో కూడిన పత్రాలు ఆయన వ్యక్తిగత లైబ్రరీలోను, గ్యారేజీలో లభించిన ఇతర పత్రాలతో పాటు కనుగొన్న విషయాన్ని బైడన్ అంగీకరించారు. వాషింగ్టన్‌లోని ఆయనకు చెందిన ఇన్‌స్టిట్యూట్ కార్యాలయంలో సున్నితమైన పత్రాలు కనుగొన్నట్లు జనవరి 9న వెల్లడైంది. బైడెన్ ఉపాధ్యక్షుడుగా ఉన్న సమయం నుండి వర్గీకరించబడిన గుర్తులతో కూడిన పత్రం అతని వ్యక్తిగత లైబ్రరీలో, అతని గ్యారేజీలో లభించిన ఇతర పత్రాలతో పాటు కనుగొనబడిందని మిస్టర్ బిడెన్ అంగీకరించిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. మేరీల్యాండ్‌లో ట్రంప్ నియమించిన న్యాయవాది రాబర్ట్ హుర్ విచారణకు నాయకత్వం వహిస్తారు. చికాగోలోని న్యాయశాఖ ఉన్నత న్యాయస్థానం ప్రాసిక్యూటర్ జాన్ లాష్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఇంతకు ముందు కేటాయించింది.

ప్రశంస

### అధ్యక్ష భవనంపై దాడికి సైన్యం సాయం: లూలా

బ్రెసిలియాలో అధికార పీఠాన్ని ప్రభుత్వ వ్యతిరేక వర్గాలకు భద్రతాదళం సహకరించిందని బెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా ఆరోపించారు. అధ్యక్ష భవనంపై దాడికి పాల్పడినవారిని గుర్తించడం సంక్లిష్టంగా ఉందని దర్యాప్తు అధికారులు చెప్పారు.



### భారతీయ సంతతి డ్రైవర్‌పై అభియోగం

రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతికి కారకుడైన 41 ఏళ్ల భారతీయ సంతతికి చెందిన హరీందర్ సింగ్‌ా ఆస్ట్రేలియాలో అభియోగాలు మోపారు. పోలీసు రక్షణలో ఆసుపత్రిలో ఉన్న హరీందర్ సింగ్‌పై అత్యంత వేగంగా డ్రైవ్ చేస్తూ నలుగురు మృతికి కారకుడయ్యాడని అభియోగం చేశారు. జనవరి 4న ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలోని షెప్పర్టన్ నగరంలో ఒక కూడలిలో నలుగురు ప్రయాణీకులతో సింగ్ ఫ్యుగోట్ నడుపుతుండగా ప్రమాదం జరిగింది.

### భారత్‌పై ప్రపంచదేశాల ఆశాజనక దృష్టి

ప్రపంచం ఆర్థిక మందగమనం, సామాజిక సంక్షోభంతో సతమతమవుతున్న తరుణంలో జీ-20లో భారత్ నాయకత్వంపై అంతర్జాతీయ సమాజం ఎంతో ఆశావహకంగా ఎదురుచూస్తోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) సంస్థ చీఫ్ క్రిస్టాలినా జార్జివా అన్నారు. క్రిస్టాలినా జార్జివా మీడియా రౌండ్‌టేబుల్‌లో విలేకరులతో మాట్లాడుతూ, జి- 20 దేశాల అధ్యక్షుడిగా ఉన్న భారతదేశం, ప్రపంచ సగటు కంటే మెరుగైన, మంచి శాతంతో మెరుగైన పనితీరును కనబరిచిందని ప్రశంసించారు.



చైనాలో కరోనా వైరస్ విజృంభిస్తోంది. మరో 2-3 నెలల వరకు అక్కడ కొవిడ్ గరిష్ఠ స్థాయి ఉంటుందని అంటువ్యాధుల నిపుణులు అంచనా వేశారు. అలాగే వైద్య సదుపాయాల కొరత ఉన్న, గ్రామీణ ప్రాంతాలకు ఇది వ్యాపిస్తుందని హెచ్చరించారు. చైనా ప్రజలు కొత్త సంవత్సరం వేడుకల్లో మునిగిపోయారు. దాంతో కోట్లాది మంది ప్రజలు తమ సొంత ప్రాంతాలకు వెళ్తున్నారు.

దాడి

### ఉగ్ర పేలుళ్లపై సిరిసేనకు జరిమానా

2019 ఏప్రిల్‌లో జరిగిన ఉగ్రవాద పేలుళ్ల బాధితులకు ఎల్‌కెఆర్ 100 మిలియన్లు (సుమారు ?2.2 కోట్లు) పరిహారం చెల్లించాలని శ్రీలంక మాజీ అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన గురువారం ఆదేశించింది. 'పరిహారం కోసం కార్యాలయంలో బాధితుల నిధిని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇది బాధితులు, కుటుంబాలకు న్యాయమైన, సమానమైన పద్ధతిలో అందించేందుకు ప్రణాళిక రూపొందించా'అని న్యాయస్థానం ఆదేశించింది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"అఖండ-2' సినిమా తప్పకుండా ఉంటుంది. ఆ సినిమాకు సంబంధించిన సబ్జెక్ట్ కూడా సిద్ధం చేశాం. ప్రకటించడం ఒకటే మిగిలింది. సమయం చూసి ప్రకటిస్తాం."

- బోయపాటి శ్రీను, సినీ దర్శకుడు







75

శైలేష్ కొలనుతో వెంకటేశ్ 75వ సినిమా ఉండబోతుందని తాజాగా ఓ న్యూస్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది.



## డీజే టిల్లు 2లో ప్రేమమ్ బ్యూటీ మడోన్నా

మాలిక్ రామ్ దర్శకత్వంలో వస్తున్న డీజే టిల్లు 2 సినిమాకి హీరో సిద్ధు జొన్నలగడ్డ మాటలు అందిస్తున్నాడు. డీజే టిల్లులో సిద్ధు సరసన నేహా శెట్టి నటించి మెప్పించింది. ఇక డీజే టిల్లు 2లో మొదట శ్రీలీలను హీరోయిన్‌గా అనుకున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. అయితే శ్రీలీల ప్లేస్‌లో అనుపమ పరమేశ్వరన్ వచ్చి చేరింది. కానీ ఈ సినిమా నుంచి అనుపమ కూడా అవుట్ అంటూ వార్తలు వస్తున్నాయి. అనుపమ ప్లేస్‌ను ప్రేమమ్ బ్యూటీ మడోన్నా సెబాస్టియన్ భర్తీ చేస్తుందని చెప్పుకొస్తున్నారు. అక్కినేని హీరో నాగ చైతన్య నటించిన ప్రేమమ్ సినిమాతో అమ్మడు తెలుగు తెరకు పరిచయమైంది. గతేడాది శ్యామ్ సింగరాయ్‌లో కొద్దిసేపు కనిపించి మెప్పించిన ఈ బ్యూటీ కథకు ఫ్లాట్ అయ్యి వెంటనే ఓకే చెప్పిందని టాక్ నడుస్తోంది.

## మై హీరో ఎస్ఎస్ రాజమౌళిపై సుకుమార్ ప్రశంసలు

గోల్డెన్ గ్లోబ్ అవార్డుల్లో ఆర్ఆర్ఆర్ లోని నాటు నాటు సాంగ్‌కు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. జక్కన్నను పుష్ప డైరెక్టర్ సుకుమార్ తనదైన స్టైల్‌లో ఆకాశానికెత్తేశాడు. ఇటీవల న్యూయార్క్ ఫిలిం క్రిటిక్స్ సర్కిల్ అవార్డ్స్ 2022 లో ఉత్తమ దర్శకుడిగా జక్కన్న అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. అవార్డు అందుకున్న సందర్భంగా రాజమౌళి స్టేజ్‌పై మాట్లాడుతున్న స్టిల్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు సుకుమార్. రాజమౌళి మై హీరో అంటూ లవ్ సింబల్ పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్‌పై డైరెక్టర్ శివనిర్వాణ మీరిద్దరూ నా హీరోలు.. నాకు స్ఫూర్తి.. మనందరం వేడుకగా జరుపుకునే క్షణం అంటూ కామెంట్ పెట్టాడు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య 3వ వన్డే మ్యాచ్ జనవరి 15న జరగనుంది.



## ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్ దూరం

ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్ ఈ సీజన్ ఐపీఎల్‌కు అందుబాటులో ఉండడని జట్టు డైరెక్టర్ సౌరవ్ గంగూలీ వెల్లడించాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పంత్ ప్రస్తుతం ముంబైలోని కోకిలాబెన్ ధీరుభాయ్ అంబానీ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. అతడు పూర్తిగా కోలుకునేందుకు ఆరు నెలల సమయం పడుతుందని దవాఖాన వర్గాలు తెలిపాయి. పంత్ లేకపోవడం ఢిల్లీ క్యాపిటల్స్‌కు శరాఘాతమని గంగూలీ అన్నాడు. ఈ ఏడాది స్వదేశం వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్ టోర్నీకి పంత్ సిద్ధమవుతాడని అతడి సన్నిహితులు తెలిపారు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x శ్రీలంక
(మ.1.30 నుంచి)

## ఐపీఎల్ తర్వాత ఏం జరుగుతుందో రిటైర్మెంట్‌పై రోహిత్ శర్మ కీలక ప్రకటన

ఇటీవల శ్రీలంకతో ముగిసిన మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో హార్దిక్ పాండ్య టీమ్‌ఇండియా కెప్టెన్‌గా వ్యవహరించాడు. సీనియర్ ఆటగాళ్లైన విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్‌తోపాటు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ ఈ సిరీస్‌కు దూరంగా ఉన్నారు. లంకతో పొట్టి సిరీస్‌కు హార్దిక్ నాయకత్వం వహించడంతో టీమ్‌ఇండియా కెప్టెన్సీలో మార్పులు జరుగుతాయనే ప్రచారం జరిగింది. వన్డేలు, టెస్టుల్లో మాత్రమే రోహిత్ శర్మ ను సారథిగా కొనసాగించి టీ20ల్లో హార్దిక్‌ను కెప్టెన్ చేస్తారనే వార్తలొచ్చాయి. ఈ ఊహాగానాలన్నింటికి రోహిత్ శర్మ తెరదించుతూ పొట్టి ఫార్మాట్‌లోతన భవితవ్యంపై కీలక ప్రకటన చేశాడు. టీ20 ఫార్మాట్ నుంచి వైదొలగడంపై తనింకా నిర్ణయం తీసుకోలేదని హిట్‌మ్యాన్ స్పష్టం చేశాడు. 'బ్యాక్ టూ బ్యాక్ మ్యాచ్‌లు ఆడటం సాధ్యం కాదు. అన్ని ఫార్మాట్లలో ఆడే ప్లేయర్‌లకు తగినంత విరామం ఇవ్వాలి. ఆ జాబితాలో నేనూ ఉంటాను. త్వరలో న్యూజిలాండ్‌తో మూడు టీ20లు ఆడనున్నాం. మరి ఐపీఎల్ తర్వాత ఏం జరుగుతుందో చూడాలి. పొట్టి ఫార్మాట్ నుంచి వైదొలగడంపై నిర్ణయం తీసుకోలేదు' అని శ్రీలంకతో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు జరిగిన మీడియా సమావేశంలో రోహిత్ శర్మ వెల్లడించాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు కండరాలు పట్టేయడంతో ఈ సిరీస్‌కు బుమ్రా దూరమయ్యాడని వివరించాడు. ఆదివారం లంకతో జరిగే తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఓపెనింగ్ చేస్తానని పేర్కొన్నాడు.








అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం నింపే పండుగ సంక్రాంతి. ఇంటింటా ఆనందాలు నింపాలని మనసారా కోరుకుంటూ తెలుగువారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. - నందమూరి బాలకృష్ణ,టీడీపీ ఎమ్మెల్యే

# సైకో పోవాలి, సైకిల్ రావాలి : ఆనందబాబు

తెనాలిలో తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో వేమూరు నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అనుభంద సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, బాపట్ల పార్లమెంట్ అనుబంధ సంఘాల నాయకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అనుభంద సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'సైకో పోవాలి- సైకిల్ రావాలి' పోస్టర్ ఆవిష్కరించారు. జనవరి 18న స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామంలో మహనీయుని వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.





## జగన్ మెప్పు కోసం జాతికి మేరుగ ద్రోహం : ఎంఎస్‌రాజు

పేదల కోసమే జగన్ జీవో నెం 1ను తెచ్చాడని మంత్రి మేరుగ చెప్పడం సొంత సామాజిక వర్గాన్ని బలి పశువులను చేయడమే అని టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు అన్నారు. జగన్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ నిధులు రూ.7 వేల కోట్లు దారి మళ్లించిందని ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేస్తే మంత్రి తేలుకుట్టిన దొంగలా మౌనం వహించడం దేనికి నిదర్శనం ఆయన ప్రశ్నించారు. దేశంలోనే అతి పెద్ద పెత్తందారు అయిన జగన్ పేదల కోసం జీవో తెచ్చాడంటే ఎలా నమ్మాలని, పేదల భూములు లాక్కుని అసెంబ్లీ సాక్షిగా దొరికిన చరిత్ర జగన్ కుటుంబానిదని, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో 21 వేల మంది పేదలు ఉపాధి దొరక్క ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంటు సాక్షిగా రుజువైందని, జగన్ రెడ్డి మోసకారి సంక్షేమం, పరిపాలన, జగన్ రెడ్డి నిజస్వరూపం పార్లమెంటులో బయటపడినా, మంత్రులు మాత్రం జగన్ రెడ్డిని వెనకేసుకు రావడం తమ సామాజిక వర్గాలకు ద్రోహం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ దగుల్బాజీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు, హత్యలు చేస్తున్న పరిస్థితుల్లో సొంత సామాజికవర్గానికి అండగా నిలబడాల్సిన మంత్రి, జగన్‌ని వెనకేసుకురావడం దళితులకు ద్రోహం చేసినట్లు కాదా అని, దళితులకు అన్యాయం చేసిన ఏ ఒక్కడూ రాజకీయాల్లో మనుగడ సాధించినట్లు దాఖలాలు లేవు అని ఆయన మండిపడ్డారు.

### సంక్షిప్తం

**వివరణ**

జీవో నెం 1తో ప్రజా సంఘాలు, ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారని సీపీఐ రామకృష్ణ అన్నారు. న్యాయవ్యవస్థను కాలరాసేలా వ్యవహరిస్తున్నారన్నారు.

**దగ్ధం**

హైకోర్టు ఇచ్చిన స్టే పత్రాలను, ప్రజా సంఘాలతో కలిసి దగ్ధం చేస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే .రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.

**రద్దీ**

విశాఖ ద్వారక బస్టాండ్, మద్దిలపాలెం కాంప్లెక్స్‌లలో ప్రయాణీకుల రద్దీ. విశాఖ నుంచి శ్రీకాకుళం, విజయనగరం, రాజమహేంద్రవరానికి అదనపు బస్సులు నడుపుతున్న ఆర్టీసీ.

### వెలుగు

సైకో పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని రాష్ట్రానికి పూర్వ వైభవం, పేద , బలహీన వర్గాలలో వెలుగు నింపాలంటే సైకో పాలన పోయి- సైకిల్ పాలన రావాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో " సైకో పోవాలి సైకిల్ రావాలి" అని నినాదం పై "టీషర్టులను, వీడియోను విడుదల చేశారు.



LISTEN

తాడేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వలవల బాజ్జి ఆధ్వర్యంలో సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదంతో భారీగా మోటార్ సైకిళ్ల ర్యాలీ

**సంచలనం**

## ప్రజలే బుద్ధి చెబుతారు : ఎంపీ కేశినేని నాని



సామంతరాజునని విర్రవీగితే ప్రజలు కృష్ణానదిలో ఈడ్చికొడతారని టిడిపి ఎంపీ కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను ఆరుసార్లు ఎమ్మెల్యే అవ్వాలి, ఎనిమిది సార్లు మంత్రి అవ్వాలంటే ప్రజలు ఒప్పుకోరని, ఇది రాజరిక వ్యవస్థ కాదు ప్రజాస్వామ్యమని, జగన్‌ను ఎదుర్కోవాలంటే అందరం కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. వైసిపి ఎమ్మెల్యే బాగా పని చేస్తున్నాడు కాబట్టే మైలవరానికి ఎంపీ నిధులిచ్చానని ఆయన అన్నారు.

**పర్మిషన్**

## కార్యకర్తల్ని కలవడానికి పర్మిషనా:సోమిరెడ్డి

పోలీసులకు వీరసింహారెడ్డి సినిమా చూపిస్తానని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. తాను జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనని, వైసిపి మీటింగ్‌లకు పోలీసులు కాపలా కాస్తున్నారని, మా ఆఫీసులో కార్యకర్తల్ని కలవడానికి కూడా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలా అంటూ ఆయన వాపోయారు. వీటినన్నింటికి పోలీసులు మూల్యం చెల్లించవలసివుంటుందని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ



శరద్‌యాదవ్ అత్యుత్తమ పార్లమెంటేరియన్. గొప్ప రైతు నాయకుడిని దేశం కోల్పోయింది. రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాడారు. జాతీయ రాజకీయాలను ఎన్టీఆర్, చంద్రబాబులకు అత్యంత సన్నిహితులు.
– కంభంపాటి రామ్మోహనరావు, మాజీ ఎంపి

40 వసంతాల తెలుగుదేశం

# నిర్లక్ష్యం ఖరీదు రెండు నిండు ప్రాణాలు

**ప్రభుత్వాసుపత్రిలో ఇద్దరు బాలింతల మృతి - బాధ్యులైన డాక్టర్లపై చర్యలు చేపట్టాలి - టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ డిమాండ్**

[illegible]



[illegible]

[illegible]



## లౌకిక శక్తులకు తీరని లోటు

**- శరద్‌యాదవ్ మృతిపట్ల కాసాని సంతాపం**

[illegible]



## ఈ నెల 18న భారీగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు


[illegible]



## శరద్‌యాదవ్ మృతిపట్ల రావుల సంతాపం

[illegible]

## శరద్‌యాదవ్‌కు కంభంపాటి నివాళి



[illegible]



[illegible]

